యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బడుగుల లింగయ్య యాదవ్, బొల్లం మల్లయ్య యాదవ్

చివ్వెంల, జనవరి 5: దురాజ్‌పల్లి పెద్దగట్టు ఆలయ ప్రాంగణంలో యాదవ ఉద్యోగుల క్యాలెండర్‌ను రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మట్టపల్లి రాము, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, చల్లా వెంకటేశ్వర్లు, వీరబోయిన వెంకటేశ్వర్లు, సైదులు, మహేశ్, జనార్ధన్, వీరస్వామి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలి'

దీక్షలో పాల్గొన్న బస్ డిపో సాధన కమిటీ సభ్యులు, ప్రజలు

తిరుమలగిరి, జనవరి 5: తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బస్ డిపో సాధన కమిటీ సభ్యులు, సబ్బండ వర్గాల ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ.. తిరుమలగిరి విద్యా,వ్యాపార, వాణిజ్య పరంగా దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇక్కడి నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా వెళ్లే చక్కని రోడ్డు మార్గం ఉందని, బస్ డిపో ఏర్పాటు చేయడం వల్ల ఆర్టీసీకి మంచి ఆదాయంతో పాటు ప్రజల సమస్యలు తీరుతాయని అన్నారు. డిపో ఏర్పాటు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

'ఆంక్షలు లేకుండా హామీలను అమలు చేయాలి'

నేరేడుచర్ల, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పార్థనబోయిన విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతాంగం అడుగడుగునా మోసపోతున్నారని అన్నారు. కొంతమంది రైతులకే రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, మిగిలిన వారికి కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేయాలన్నారు. ఇంతవరకు ఖరీఫ్‌లో ఇవ్వాల్సిన రైతు భరోసా జాడలేదని, ఇప్పుడేమో ఆంక్షల పేరిట రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పల్లెపంగ వీరబాబు, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, గొడ్డేటి పవన్, చింతలచెరువు సతీశ్, ఉప్పేళ్లి ప్రవీణ్, చిలకరాజు కరుణాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి'

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకవీడు, జనవరి 5: ఈ నెల 7వ తేదీ నుంచి 9 వరకు చేపట్టనున్న మలి దశ తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు కోరారు. ఆదివారం నాయకులతో కలిసి మండల కేంద్రంలో పాదయాత్ర ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పాదయాత్ర మండలంలోని జాన్‌పహాడ్ దర్గా నుంచి ప్రారంభమై సూర్యాపేట కలెక్టరేట్ వద్ద ముగుస్తుందని వెల్లడించారు. పాదయాత్రకు రాజకీయాలకు అతీతంగా మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాష్ట్ర సాధనకు ఎన్నో త్యాగాలను చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకరాజుశ్రీను, శంకరరాచారి, సైదాచారి, వెంకన్న, నాగయ్య ,ఉపేంద్రాచారి, లింగాచారి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి శ్రీరాములు

మునగాల, జనవరి 5: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎటువంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కొత్త రేషన్‌కార్డులు ఇచ్చి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చందా చంద్రయ్య, షేక్ సైదా, విజయలక్ష్మి, స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి'

గరిడేపల్లి, జనవరి 5: భవన నిర్మాణ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు పిట్ట గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్మికులను ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ కార్డులు, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

కోదాడ టౌన్, జనవరి 5: గౌడ సామాజిక వర్గం అభివృద్ధికి గౌడ ఉద్యోగుల సంక్షేమం సంఘం కృషి చేయాలని సంఘం నాయకుడు రాధాకృష్ణ గౌడ్ అన్నారు. కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకొని మాట్లాడారు. నూతన కమిటీ బాధ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాగా, సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడిగా మండవ ఉపేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీనుగౌడ్, ఉపాధ్యక్షులుగా బట్టపల్లి శ్రీనివాస్, కారింగుల కల్యాణి, వట్టికూటి సురేశ్, గౌరవ అధ్యక్షుడిగా బెల్లంకొండ గోవర్ధన్‌గౌడ్, కార్యదర్శులుగా మండవ సతీశ్, నారగాని సునీత, బెల్లంకొండ కన్నయ్య, బత్తిని రాజీవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ రామ్మూర్తిగౌడ్, ఎన్నికల అధికారి పబ్బతి వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ అధ్యక్షుడు సాయిబాబా, ఎన్నికల సమన్వయకర్త గుండు సైదులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్, జనవరి 5: హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కల్యాణ మండపంలో ఆదివారం దివ్యాంగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రామ్మోహన్, దివ్యాంగుల సంఘం నాయకులు రాము, ఖాదర్, ఇందిరాల పిచ్చయ్య, రామకృష్ణ, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రూపారాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం 118 మంది లబ్ధిదారులకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను అందజేశారు.

సరోజనమ్మ మృతికి సంతాపం

ఆత్మకూర్.ఎస్: ఆత్మకూర్.ఎస్ సింగిల్ విండో చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి మాతృమూర్తి సరోజనమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి సరోజనమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, సూర్యాపేట పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ఆత్మకూర్.ఎస్ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, చివ్వెంల మండల నాయకుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, బొల్లె జానయ్య, వెంకటరెడ్డి, అనిల్‌రెడ్డి, బత్తుల ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మోతె, జనవరి 5: మండల పరిధిలోని సర్వారం, రామునితండా, రాందాస్ తండాల్లో రూ.4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కీసర సంతోశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఇథనాల్ ఫ్యాక్టరీతో పంటలకు నష్టం'

రైతులతో మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వీరస్వామి

మోతె, జనవరి 5: ఇథనాల్ ఫ్యాక్టరీతో ఏర్పాటుతో సమీప గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లుతుందని మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అక్కినపల్లి వీరస్వామి అన్నారు. మండలంలోని రావిపహాడ్ గ్రామంలో చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆదివారం పరిశీలించి సమీప గ్రామాల రైతులతో మాట్లాడారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణంతో రైతులకు నీటి సమస్య ఏర్పడుతుందని, చుట్టుపక్కల గ్రామాలు కాలుష్యం బారినపడి ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కావునా ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేసి నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు గడ్డం వెంకటరమణ, చెట్టుపల్లి కాశీరాం, ప్రతాప్, ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట కమిటీ సంఘం నాయకులు ఎం.డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, మాధవరెడ్డి, పేర్ల నాగయ్య, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పుల్లారావు, నూకల ఉపేందర్‌రెడ్డి, కాకి పాపిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

రావిపహాడ్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మోతె మండలానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం సమర్పించారు.

'పెరిక కులస్తులు ఐక్యంగా ఉండాలి'

కోటేశ్వరరావును సన్మానిస్తున్న పెరిక సంఘం నాయకులు

కోదాడ టౌన్, జనవరి 5: పెరిక కులస్తులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పెరిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. కోదాడలోని పెరిక హాస్టల్‌కు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన హసనాబాద రాజేశ్, గౌరవాధ్యక్షుడు పాయిలి కోటేశ్వరరావును ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం పెరిక హాస్టల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం నాయకులు కృష్ణా, ప్రభాకర్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్దన్, రామినేని సత్యనారాయణ, వనం నాగేశ్వరరావు, కేఎస్.రావు, బచ్చు శ్రీను, బత్తిని కృష్ణ, బుడిగం కిరణ్, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం యువజన కమిటీ ఎన్నిక

నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

నాగారం, జనవరి 5: మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ యువజన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా పస్తాల గ్రామానికి చెందిన మొగలగాని అనిల్‌గౌడ్‌ను, ప్రధాన కార్యదర్శిగా గుండగాని సుధాకర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యల్మకంటి సోమయ్య, పులుసు హుస్సేన్, లింగాల మహేశ్, రంగు నరేశ్, జిల్లా మధు, అనంతుల నగేశ్, పాదిల లింగయ్య, పాదిలి అనిల్, గుండ్ల సంతోశ్, పంజాల సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న యువసేన ఫౌండేషన్ సభ్యులు

మఠంపల్లి, జనవరి 5: యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాంపాటి సందీప్ మాట్లాడుతూ.. పెరిగిన చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వల్లపుదాసు ఉపేందర్, గురవయ్య, జోస్, నాగరాజు, సాయి, సైదులు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

చెక్కులను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

నేరేడుచర్ల, జనవరి 5: సీఎం సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) పేదలకు వరమని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన మన్నెం గౌతం, పేరం సైదమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

పెన్‌పహాడ్, జనవరి 5: మండల పరిధి అనాజిపురంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6,7,10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓసీ విద్యార్థులు రూ.200, ఇతరులు రూ.125 చెల్లించిhttp//telanganams.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 99896 36205 సెల్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రంగా

మునగాల, జనవరి 5: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని రేపాల గ్రామానికి చెందిన పానుగోటి రంగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ.. జిల్లాలోని బీసీలను ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తానన్నారు.

హుస్సేనాబాద్‌లో వైద్య శిబిరం

మోతె, జనవరి 5: మండలంలోని హుస్సేనాబాద్ గ్రామంలో హైదరాబాద్ జెమ్ కిడ్నీ హాస్పిటల్ సహకారంతో స్థానిక హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోశ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దీప, అరణ్య, విద్యాసాగర్, రవితేజ, ప్రవీణ్‌కుమార్, శంకర్, యూత్ సభ్యులు నిమ్మల బుచ్చలింగం, కొమ్ము వసంత్‌కుమార్, ఆవుల మహేశ్, చిలువేరు ఉమేశ్, ఆవుల వీరయ్య, కాంపాటి నాగమణి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

నేరేడుచర్ల, జనవరి 5: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డులో నివాసం ఉంటున్న నాగార్జున పాపచారి కుటుంబానికి సోమప్ప దేవాలయం, వాసవీ క్లబ్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో తన వంతుగా సాయం చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాసరావు, నటరాజు, పుల్లయ్య, రామ్మూర్తి, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ మండలాధ్యక్షుడిగా అంబేద్కర్

తుంగతుర్తి, జనవరి 5: మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంఈఎఫ్) మండల నూతన కమిటీని రాష్ట్ర కోశాధికారి జాన్‌విల్సన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా చింతకుంట్ల అంబేద్కర్, ఉపాధ్యక్షులుగా రేణుక, ప్రధాన కార్యదర్శిగా మిట్టగడుపుల రమేశ్, కోశాధికారిగా గడ్డం యాదగిరి, కార్యదర్శిగా గణేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్ మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల పురుషోత్తం, బాలయ్య, రవీందర్, వీరమల్లు, సోమయ్య, గురవయ్య, నవీన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

'భట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యమివ్వాలి'

హుజూర్‌నగర్, జనవరి 5: భట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర భట్రాజ్ సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రాజు కోరారు. ఆదివారం పట్టణంలోని టౌన్ హాల్‌లో జరిగిన సంఘం జిల్లా మొదటి వార్షికోత్సవ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి రఘురామరాజు , ప్రధాన కార్యదర్శి శేషంరాజు, నాయకులు పూర్ణచందర్‌రావు, శంకర్, సీతారామరాజు, గణపతి పాల్గొన్నారు.

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన సావిత్రీబాయి పూలే

- సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట టౌన్, జనవరి 5: దేశంలో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన ఘనత సావిత్రీబాయి పూలేదే అని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణశ్రీనివాస్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోఆదివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులకు ఆమె సావిత్రీబాయి పూలే అవార్డులు ప్రదానం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సావిత్రీబాయి పూలే తాను నేర్చుకున్న విద్యను మహిళలకు నేర్పుతూ వారిలో నిరక్షరాస్యతను పారదోలారని కొనియాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించిందని గుర్తుచేశారు. ఒక జనరల్ స్థానంలో ఎస్సీ మహిళను అయిన తనను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చేసిన అభినవ అంబేద్కర్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జంగం కరుణాకర్, కోశాధికారి చింతపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు చంద్రయ్య, పూర్వ అధ్యక్షులు అనుములపురి జానకిరాములు, బొల్లెద్దు వెంకన్న, సభ్యులు పెరుమాళ్ల శ్రీనివాస్, వీర్లాల వేణు బలరాం, బొల్లెద్దు దశరథ, బొల్లెద్దు బుచ్చిరాములు పాల్గొన్నారు.

'ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

పరీక్షలు నిర్వహిస్తున్న మెడికవర్ ఆసుపత్రి వైద్యులు

సూర్యాపేట టౌన్, జనవరి 5: నిరుపేదలు, గిరిజనులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సువెన్ ఫార్మా హెడ్ ఎం.రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇన్‌ఛార్జి పీఎస్ఎన్.మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, రమణ, సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్‌నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ పాల్గొన్నారు.

'ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి'

నూతనకల్, జనవరి 5: నేడు మండల కేంద్రం నూతనకల్‌లోని తాసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు.

'అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్

సూర్యాపేట టౌన్, జనవరి 5: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సీతారాంపురంలో జరిగిన సీపీఎం వన్‌టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని అన్నారు. నియోజకవర్గానికి 3500ల ఇండ్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని, అవి ఏ మూలకు సరిపోవని, నియోజకవర్గానికి పది వేల ఇండ్లు కేటాయించాలన్నారు. తక్షణమే అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ కార్యదర్శి వి.సాయికుమార్, మామిడి పుల్లయ్య, పిట్టల రాణి, ఒట్టె ఎర్రయ్య, కప్పల సత్యం, మాదగోని మల్లేశ్, టేకుల సుదాకర్, రాచూరి జానకిరాములు, పోతురాజు లక్ష్మి, మారయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

సూర్యాపేట టౌన్, జనవరి 5: సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన 40 మంది విద్యార్థులు సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డూ అకాడమిలో ఏడాది పాటు కరాటే శిక్షణ పొందారు. వారికి ఆదివారం స్థానిక బేబి మూన్ పాఠశాల ఆవరణలో కరాటే మాస్టర్ జె.వి.రమణ బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని, ఆత్మరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్‌రెడ్డి, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎల్మినేటి అభినయ్, కరాటే మాస్టర్లు ఆర్.సంతోశ్, సూర్య పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి'

నూతనకల్, జనవరి 5: ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి చేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు బోయిన మహేశ్ కోరారు. ఆదివారం మండల కేంద్రం నూతనకల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి ఏటా రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని, 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. 50 ఏండ్లు నిండిన మత్స్య కారులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కార్మికులు మృతిచెందితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు వీరస్వామి, వీరకృష్ణ, వెంకన్న, శ్రీనివాస్, యుగేందర్, రాములు, చంద్రయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి'

గరిడేపల్లి: మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

గరిడేపల్లి, జనవరి 5: ఈ నెల 25వ తేదీ నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారని, అసంఘటిత రంగ కార్మికులు వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవూరి హుస్సేన్, టేకుమట్ల సత్యం, బండ్ల వెంకన్న, పోలెపల్లి లచ్చయ్య, పిట్ట కృష్ణ, సైదమ్మ, స్వప్న, నిమ్మల మౌనిక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం: సంగారెడ్డిలో నిర్వహించే సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఆదివారం నడిగూడెంలో సీపీఎం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాయకులు అనిఫ్, సైదా హుస్సేన్, వెంకటాచారి, ఉపేంద్రాచారి, నాగేంద్రాచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.